www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 28 ఆగస్టు 2024

5

డ్రోన్ సాంకేతికతపై గ్రామ సర్వేయర్లకు శిక్షణ

ప్రజాశక్తి-అమలాపురం

కలెక్టరేట్ లో డ్రోన్ సాంకేతికత మీద జిల్లా లోని గ్రామ సర్వేయర్స్ కి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. డ్రోన్ సాంకేతికత ద్వారా వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకు రావచ్చని అన్నారు. పంట సాగు లో రైతులు ఎదుర్కొంటున్న కూలీల కొరతను అధిగమించొచ్చన్నారు. పంటలకు పురుగు, కలుపు మందుల పిచికారీ, ఎరువులు, విత్తనాలు, వెదజల్లడం వంటివి సులభంగా కచ్చితత్వం తో అతి తక్కువ సమయంలో చేయవచ్చన్నారు. జిల్లా లోని ఇసుక ర్యాంపులను డ్రోన్ల తో పర్యవేక్షించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ల ద్వారా రసాయనాలను చల్లడం ద్వారా జిల్లాలో ప్రధాన డ్రయిన్లు, పంట కాలువలలో గుర్రపు డెక్క తూడు తొలగించే విధంగా చర్యలు తీసు కుంటామన్నారు. కార్యక్రమంలో డ్రోన్స్ ట్రయినర్ లీర్తి, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

రియల్ మాయాజాలం

- రాజోలులో రియల్టర్ల ఇష్టారాజ్యం
- భారీగా అనుమతులు లేని వెంచర్లు
- యథేచ్ఛగా అక్రమ వ్యాపారం, ప్రభుత్వ రాబడికి భారీగా గండి
- కొనుగోలుదారులపైనా భారం
- చర్యలు చేపట్టని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-రాజోలు

అనుమతి ఉండదు, కన్వర్షన్ చేయరు..ఏకంగా అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా వెంచర్లుగా మార్చేసి అమ్మేస్తున్నారు. లేనిపోని మాటలతో మోసం చేస్తున్నారు. ఇదీ రాజోలు నియోజకవర్గంలో కొందరు రియల్టర్ల మాయాజాలం. ఈ మధ్యకాలంలో రియల్ వ్యాపారం కొంతమేర ఊపందుకుంది. పట్టణాలు, వేగంగా అభివద్ధి చెందుతున్న మండల కేంద్రాల్లో వెంచర్లు జోరుగా వెలుస్తున్నాయి. అయితే ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు. అనుమతులు లేని వెంచర్లలో స్థలం కొన్నవారు తర్వాత ఇబ్బందిపడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తిచూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. మరోవైపు నిబంధనలు పాటించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసి అమ్మకాలు సాగించడం వల్ల తదనంతర కాలంలో ఆయా లేఔట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.కోట్లు రూపాయలు వెచ్చించాల్సి వచ్చి సంబంధిత స్థానిక సంస్థలపై ఆర్థిక భారం పడుతోంది.

వెలుగులోకి వచ్చిన రూ.50 కోట్ల ఐపి

రాజోలు మండలం శివకోటి గ్రామానికి చెందిన ఒక రియల్ ఎస్టేటర్ సుమారు రూ.50 కోట్లు విలువ చేసే భూములు కొనుగోలు చేసే వాటిలో మధ్యలో ఉండి చివరకు ఐపి పెట్టి ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. అతనిని నమ్మి డబ్బు అడ్వాన్సు ఇచ్చిన వందలాది మంది కొనుగోలు దారులు రూ.కోట్లు నష్టపోయారు. ఇదే విధంగా రాజోలు నియోజకవర్గంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు పదుల సంఖ్యలో అక్రమ వెంచర్లు వేసి ఇలాంటి అమ్మకాలు చేస్తూ కొనుగోలు దారులను మోసం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి సంబంధిత భూ యజమాని వద్ద నుంచి భూమి కొనుగోలు చేసి తద్వారా వెంచర్లు వేసి కొనుగోలు దారులకు రిజిస్ట్రేషన్ చేసేవారు. కానీ రాను రాను రియల్ ఎస్టేట్ వ్యాపారం కొత్త పుంతలు తొక్కుతోంది. భూ యజమామి వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా ఎగ్రిమెంట్ రూపంలో భూమిని కొనుగోలు దారులకు అమ్మకాలు కొనసాగిస్తూ కొనుగొలు దారులను మోసం చేస్తున్నారు.

అక్రమ లేఔట్లపై విచారణ చేపడతాం

జిల్లాలో అక్రమ లేఔట్లపై విచారణ చేపడతాం. గ్రామపంచాయతీల్లో వ్యవసాయ భూములకు నాలా పన్ను చెల్లించి వ్యవసాయేతర భూమిగా మార్చాలి. ఆ తర్వాత లేఔట్ నిబంధనల ప్రకారం రహదారులుంటేనే ఇంటి నిర్మాణాలకు అనుమతి ఇస్తారు. జిల్లాలో ఎలాంటి అనాధికార వెంచర్లకు పంచాయతీ కార్యదర్శులు అనుమతులు ఇచ్చినా వారిపై కఠిన చర్యలు తప్పవు. టౌన్ ప్లానింగ్ ద్వారా పూర్తి అనుమతులతో, డిటిసిపి అనుమతులు తీసుకుని మాత్రమే వెంచర్లు వేయాలి. లేకుంటే పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటాం. నిబందనలకు లోబడి లే ఔట్లు వేయాలి.

-రాంబాబు, జిల్లా పంచాయతీ అధికారి, అంబేద్కర్ కోనసీమ జిల్లా

శివకోడు లో ఎలాంటి అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన వెంచర్

నిబంధనలు పాటించని వైనం

ఒకప్పుడు జోరుగా సాగిన రియల్ ఎస్టేట్ వ్యాపారం గత కొన్నేళ్లుగా కొంత తిరోగమనంలో ఉన్నప్పటికీ తిరిగి ఏడాది కాలంగా కొంత మేర ముందుకు సాగుతోంది. ఈక్రమంలో పలు పట్టణాలు, మండల కేంద్రాల్లో ఈ వ్యాపారం నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోంది. వ్యవసాయ భూమిని ఇళ్ల ప్లాట్లుగా అమ్మకాలు చేసే వ్యక్తులు విధిగా ఆ భూమికి నిర్దేశిత రుసుం చెల్లించి రెవెన్యూ అధికారుల నుంచి భూమార్పిడి అనుమతి పొందాలి. అనంతరం పట్టణాల్లో అయితే టౌన్‌ప్లానింగ్, గ్రామాల్లో అయితే డిటిసిపి అనుమతితో లేఅవుట్లు వేయాలి. వాటిలో రోడ్లు, డ్రెయిన్లు విద్యుత్ సౌకర్యం వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పనతోపాటు పార్కులు, పాఠశాలలు, ఇతర సామూహిక అవసరాలకు భూమిని కేటాయించి దాన్ని సంబంధిత మున్సిపాలిటీకి రిజిస్టర్ చేయాలి. పట్టణ ప్రాంతాల్లో అయితే మొత్తం లేఔట్‌లో 42శాతం భూమి రోడ్లు, ఇతర సామాజిక అవసరాలకు కేటాయించి మిగిలిన 58శాతం భూమిలోనే ప్లాట్లు వేసి అమ్ముకోవాలి. అయితే జిల్లాలో ఎక్కడ ఈ నిబంధనలు పాటించకుండా ఏకంగా ప్రభుత్వ, అసైన్డ్‌భూముల్లో సైతం లేఔట్లు వేసి అమ్మకాలు చేస్తున్నారు.

వెయ్యికి పైగా వెంచర్లు

కొన్నిచోట్ల వ్యవసాయ భూమిలో రాళ్లు వేసి ప్లాట్లు కేటాయించి అమ్మకాలు చేస్తుండగా మరి కొన్నిచోట్ల అసలు ప్లాట్లు కూడా వేయకుండానే అమ్మేస్తున్నారు. ఇలాంటి లేఔట్లు జిల్లాలో ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లో ఇంచుమించు వెయ్యికిపైగా ఉన్నట్లు సమాచారం. నిజానికి నిబంధనల ప్రకారం లేఔట్లు వేసి విక్రయిస్తే ఇటు ప్రభుత్వానికి భారీగా ఆదాయం, భవిష్యత్‌లో మౌలిక సదుపాయాల కల్పన ఖర్చు మిగలడంతో పాటు కొనుగోలు చేసిన వారికి నిర్మాణాల సమయంలో భారం లేకుండా పోతుంది. అయితే అనుమతులు లేని వెంచర్లలో స్థలం కొన్నవారు నిర్మాణాలు చేసేటప్పుడు 14శాతం అదనంగా ఫీజు చెల్లిస్తేనే అనుమతులు ఇస్తారు. ఒక్కో చోట ఈ మొత్తం సగటున 30 గదులు ప్లాటుకు రూ.3లక్షల వరకు కూడా చెల్లించాల్సి వస్తోంది. కొనుగోలు సమయంలో వారికి ఈ విషయం తెలియకుండా కొనుగోలు చేసి తాజాగా నిర్మాణ సమయంలో భారీగా కట్టాల్సి వచ్చి అల్లాడిపోతున్నారు. వీటిపై రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, డిటిసిపి పంచాయతీ ఇలా పలు శాఖల పర్యవేక్షణ వీటిపై ఉన్న ఎవరూ ఏమీ పట్టించుకోవడం లేదు.

'ఉపాధి'తో కార్మికుల కుటుంబాల్లో మార్పు

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.సత్యనారాయణ

ప్రజాశక్తి-అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న జె.సత్యనారాయణ

ఉపాధి హామీ చట్టం రావడంతో పేదల వ్యవసాయ కార్మికుల కుటుంబాల్లో సమూల మార్పులు వచ్చాయని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.సత్యనారాయణ(జెఎస్) అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు పేదల దళితులు సమస్యలపై నిరంతరం నికరంగా పోరాడుతున్న సంఘం ఎపి వ్యవసాయ కార్మిక సంఘమని ఆయన అన్నారు. స్థానిక ఎంప్లాయీస్ హోం నందు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా శిక్షణ తరగతులకి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి సంఘం విశిష్టత - ఉపాధి హామీ ఆవశ్యకత అనే అంశంపైనా శిక్షణిచ్చారు.ప జిల్లా నలుమూల నుండి వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు హాజర య్యారు. ఈ కార్యక్రమం కారెం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జె.సత్యనారాయణ మాట్లాడుతూ 1934లో పుచ్చలపల్లి సుందరయ్య స్థాపించిన ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నేడు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విస్తరించిందన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అనుబంధ సంఘంగా నేడు వ్యవసాయ కార్మికులు, పేదలు, దళితులు సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని కొనియాడారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయ న్నారు. పోరాటాలు ఉద్యమాలు ద్వారానే ఉపాధి హామీ చట్టాన్ని సాధించు కోగలమని అన్నారు. ఇటీవల జరిపిన గ్రామసభల్లో మెటీరియల్ కాంపోనెంట్ పెంచ డం ద్వారా కూలీలకు ఉపాధి హామీ చట్టాన్ని దూరం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు విరమించుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాడి శ్రీరామ మూర్తి, పొల మూరి శ్రీనివాసరావు, ఇసుకపట్ల మంగాదేవి, బీర వెంకట్రావు, పెట్ట ఆనందరావు, రాయుడు వీరమ్మ, రాజేశ్వరి,అనంతలక్ష్మి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కబేళా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మున్సిపల్ మార్కెట్ లో జంతువధ శాలలు (కబేళా) ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని 9వ వార్డు కౌన్సిలర్ అడబాల సతీష్ కుమార్ కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ హాలు నందు చైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. తొలుత 9 అంశాలతో కూడిన అజెండాను, తరువాత 14 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను ప్రవేశ పెట్టిన కౌన్సిల్ లో చర్చించారు. అనంతరం చైర్మన్ ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ కభేళ నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పలువురు కౌన్సిల్ సభ్యులు వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జూలై నెలకు సంబంధించి 1వ పద్దు నుంచి రూ. 3,12,972 , 2వ పద్దు నుండి రూ. 20,68, 154 బిల్లులను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో ఎఫ్‌ఎసి కమిషనర్ మరియు ఎగ్జి ఇంజినీర్ సత్యనారాయణ, మేనేజర్ నూకరాజు వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశం

మాట్లాడుతున్న మండపేట రూరల్ సిఐ దొరరాజు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు/కపిలేశ్వరపురం

ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కఠిన చర్యలు తప్పవని మండపేట రూరల్ సిఐ పీతల దొరరాజు అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం జరిగిన పోలీస్ అధికారుల బదిలీల నేపథ్యంలో ఆయన ఇటీవల మండపేట రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మండపేటలో ఆయన క్యాంపు కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు. పాఠశాలలు విడిచి పెట్టే సమయంలో ఆకతాయిల అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. మహిళలతో అసభ్యకరమైన ధోరణి ఉంటే ఉపేక్షించేది లేదన్నారు. ట్రాఫిక్, బహిరంగ మద్యపానం, గంజాయి వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై దృష్టి సారిస్తామన్నారు. ప్రజా సేవలో నిత్యం అందు బాటులో ఉంటామని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా సెల్ నంబర్: 9440796537ను సంప్రదించవచ్చని సిఐ దొరరాజు అన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ డి.సురేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల రక్షణకు చట్టం చేయాలని డిమాండ్

సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీలు

రామచంద్రపురంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-రామచంద్రపురం , ఐ.పోలవరం

వైద్య సిబ్బందికి రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు సిగ్గుపడాలని, వైద్యుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. కె.గంగవరం మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోల్‌కతాలోని వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నిందితులను శిక్షించాలని సిఐటియు నాయకులు నినాదాలు చేశారు. బస్టాండ్ , మెయిన్ రోడ్డు లో ర్యాలీ,ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, ఐసీడీఎస్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ, సిఐటియు మండల కన్వీనర్ వరలక్ష్మి, ఆశ మండల అధ్యక్షురాలు. రాణి మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నలలో స్పష్టమైందన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఘోరాలు బయటికి రాకూడదనే ఉద్దేశంతో వైద్య విద్యార్థినిని హతమార్చడం కోసం అత్యాచారం చేశారని ఆరోపించారు. ఈ ధర్నాలో అంగన్‌వాడీ నాయ కులు శ్రీదేవి, వీరవేణి, వెంకట రత్నం, గొంతి దేవి, ఆశా నాయకులు వెంకటలక్ష్మి..మాణిక్యాంబా, వీరవేణి, అంగన్‌వాడీలు, ఆశ, వర్కర్లు పాల్గొన్నారు.

కోల్‌కతాలోని వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఐ .పోలవరం మండలం సెంటర్లో నిరసన, ప్రదర్శన తెలియజేశారు. సిఐటియు అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నది చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎ నాయకులు అనిశెట్టి వెంకటేష్, విధి శ్రీను మిడే మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇళ్ల సూరిబాబు, పాటి కష్ణకుమారి, లక్ష్మీదేవి, గంగాభవాని దుర్గ, అనం తలక్ష్మి, గుర్రాల అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరంలో సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తు ర్యాలీ

జెవివి సభ్యత్వ నమోదు ప్రారంభం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జన విజ్ఞాన వేదిక జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం జెవివి జిల్లా అధ్యక్షుడు జనిపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. మండలం, ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధితో పాటు అయినవిల్లి మండలంలో వివిధ పాఠశాలలకు వెళిఅల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చెకుముకి సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని నింపి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి చెకుముకి ఆటల పోటీలు దోహదం చేస్తాయని, అలాగే జెవివి ని బలోపేతం చేసేందుకు సభ్యత్వాలు అధిక సంఖ్యలో జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోలా వెంకటేశ్వరరావు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణలో జెవివి నాయకులు

యుటిఎఫ్ ఉద్యమ నేత రామకృష్ణంరాజు మృతి

నివాళులు అర్పించిన ఎంఎల్‌సి ఐవి, యుటిఎఫ్, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-అమలాపురం

యుటిఎఫ్ సీనియర్ నాయకులు నడింపల్లి రామకృష్ణంరాజు(87) మంగళవారం అన్నపూర్ణ రెసిడెన్సీలో తన కుమారుడు పద్మనాభ రాజు నివాసంలో మరణించారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు యుటిఎఫ్, ప్రజాసంఘాల నాయకులు రామకృష్ణంరాజు పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. అనం తరం ఎంఎల్‌సి ఐవి మాట్లాడారు. రామకృష్ణంరాజు సఖినేటిపల్లి మండలం యుటిఎఫ్ అధ్యక్షులుగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా సుదీర్ఘకాలం సేవలందించారని తెలిపారు. దీర్ఘకాలం యుటిఎఫ్‌కి ఆర్థికంగా వనరులు సమకూర్చడంలో రామకృష్ణంరాజు కీలకపాత్ర వహించారన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎంటివి.సుబ్బారావు, పెంకే వెంకటేశ్వరావు మాట్లాడుతూ రామకృష్ణంరాజు మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రామకృష్ణంరాజు రిటైర్మెంట్ అనంతరం మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీల సమస్యలు పరిష్కారం కోసం నిర్వహించిన పలు పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఆర్.వీరస్వామి, డి.శ్రీరామ్మూర్తి, బిఎన్. వెంకటేశ్వర్లు, ఉప్పలగుప్తం నాయకులు గుత్తుల సుబ్రహ్మణ్యం, ఎ.సురేష్ కుమార్, ఎవి.సూర్యం, జ్ఞాన సురేష్, మధుసూదన్‌రావు, సత్తార్, ప్రజాసంఘాల నాయకులు పొలమూరి శ్రీను, తాడి శ్రీరాంమూర్తి తదితరులు రామకృష్ణంరాజు మృతికి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి ఐవి, యుటిఎఫ్ నాయకులు

ఆర్‌టిసి ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలి

ప్రజాశక్తి-రావులపాలెం

కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు ఐఆర్ వెంటనే ప్రకటించాలని ఎపిపిటిడి (ఆర్‌టిసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు కోరారు. రావులపాలెం ఇందిరా కాలనీ ఎస్‌సి కమ్యూనిటీ హాలులో మంగళవారం రావులపాలెం డిపో నిర్మాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు రావుల సుబ్బారావు అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి గిడ్ల చిరంజీవి పర్యవేక్షణలో జరిగింది. ఆర్‌టిసి వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నుంచి సుమారు 20 మంది సభ్యత్వం స్వీకరించారు. దామోదరరావు, జోనల్ కార్యదర్శి వైఎస్.రావు ప్రసంగించారు. అనంతరం యూనియన్ డిపో గౌరవ అధ్యక్షునిగా తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణను ఎన్నుకున్నారు. డిపో అధ్యక్షుడిగా లంకా శ్రీనివాసరావు, కార్యదర్శిగా గీశాల ప్రసాద రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అడపా లక్ష్మీ నాగమల్లితో పాటు 15 మంది సభ్యులు ఎన్నిక య్యా రు.

నూతనంగా ఎన్నికైన డిపో కమిటీ సభ్యులకు సన్మానం

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-కొత్తపేట

వానపల్లి గ్రామంలో సంత మార్కెట్ సెంటర్లో నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ కర్త నేమాని భాస్కర రామం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమలో మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావులపాలెం ఎస్ఐగా చంటి

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం ఎస్ఐగా చంటి బాధ్యతలు స్వీకరించారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రావులపాలెం స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ సిబ్బంది, ప్రజల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు భీమనపల్లి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ వక్తృత్వ, వ్యాసరచన పోటీలకు భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో ప్రథమ స్థానంలో నిలిచారు. వచ్చే నెల సెప్టెంబర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు శిరంగు శతి, కుంపట్ల చాతుర్య పాల్గొననున్నారు. విద్యార్థులతో పాటు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు రాయి వెంకటేశ్వరరావులను డిఇఒ కమల కుమారి, ఎఎంఒ,కె.రాంబాబు, ఎపిఒ, ఎంకె.భీమారావు అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల పరిశీలన

ప్రజాశక్తి-ఆలమూరు

ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, కొత్తూరు సెంటర్ ఎంపిపి పాఠశాలను ఇన్ఫ్రాస్ట్రక్చర్ అథారిటీ ఆఫ్ మనబడి-మన భవిష్యత్తు స్టేట్ కోఆర్డినేటర్ కె. నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నాడు-నేడు పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్ఒ ప్లాంట్లు పనిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు-నేడు రిజిస్టర్లను, ఆయా పాఠశాలల్లో జరిగిన పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఇఒ-1 పి.శాలెం రాజు, అసిస్టెంట్ ఇంజినీర్ రాంజీ, హెచ్‌ఎం అప్పాజీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మధ్యాహ్న భోజనంపై విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-రామచంద్రపురం

నిత్యం మధ్యాహ్నం భోజనం రుచిగా ఉండకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేసిన సంఘటన కె.గంగవరం మండలం బట్లపాలిక గ్రామంలో జరిగింది. బట్లపాలిక ఎంపి యుపి స్కూల్లో మధ్యాహ్న భోజనం సరిగ్గా ఉండకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై బట్లపాలిక ఎంపిటిసి సభ్యుడు బాలు, స్కూల్ ఛైర్మన్ తిరుమలరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. దీనిపై స్కూలు హెచ్‌ఎం వెంకటరమణకి ఫిర్యాదు ఇచ్చామని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్యార్థులంతా ఒకేసారి మధ్యాహ్నం భోజనం బాగాలేదని నిరసన తెలుపడం విశేషం. గత కొన్నాళ్లుగా ఇక్కడ భోజనం వండిన వారిని మార్చాలని విద్యార్థులు విన్నవిస్తున్నారు. దీనిపై ఎంఇఒకి ఫోన్ చేసి ఇలా అయితే తమ పిల్లలు టిసిలు తీసుకొని వేరే స్కూల్ కి వెళ్ళిపోతారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. వెంటనే వంట చేస్తున్న వారిని మార్చి భోజనం రుచిగా ఉండేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామ ఎంపిటిసి సభ్యుడు, విద్యా కమిటీ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎంఇఒ నాగరాజును వివరణ కోరగా మధ్యాహ్న భోజనం సరిగా ఉండని వారిపై అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. భోజనం రుచిగా ఉండేలాగా ఏర్పాట్లు చేస్తామన్నారు.వంటవారిని మార్చటం సులువుగా జరిగే పని కాదని ఆయన వివరించారు.

బట్లపాలిక ఎంపియుపి స్కూల్ విద్యార్థుల నిరసన

ప్రధానోపాధ్యాయునికి వినతి పత్రం అందజేత

ఎంపిడిఒకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఎంపిడిఒగా పని చేసి ఎస్.రాయవరం బదిలీ అయిన ఎన్‌వి.రామచంద్ర మూర్తిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఎంపిపి అంబటి భవాని చేతుల మీదుగా ఎంపిడిఒను సత్కరించారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కీర్తి స్పందన, విస్తరణాధికారి ఎన్.సెలట్ రాజు, పరిపాలనాధికారి సిహెచ్‌విఆర్. సుబ్రహ్మణ్యం, ఎంపిటిసి సభ్యులు, గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపిడిఒ రామచంద్రమూర్తిని సన్మానిస్తున్న ఎంపిపి అంబటి భవాని

ఘనంగా మదర్ థెరిసా జయంతి

ప్రజాశక్తి-కొత్తపేట

మండపేట విజయం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతిని మంగళవారం వానపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ తరుపున అరిగెల శివాజీ, ఎంఇఒ మట్టపర్తి హరి ప్రసాద్, హెచ్‌ఎం కడలి సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం ట్రస్ట్ వారు వానపల్లి, కొత్తపాలెం ఉన్న పాఠశాలల టెన్త్ విద్యార్థులకు 188 వర్క్ బుక్స్, ఎంపిపి స్కూల్ గ్రూప్ 1, 2, 3 విద్యార్థులకు 13 పలకలను 'బహూకరించారు. అలాగే టెన్త్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరికి రూ.2 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో కొత్తపాలెం హెచ్‌ఎం ఎఎస్ఎస్.శర్మ, ఆది ఎ.వెంకటేశ్వర రావు, కె.శివశం కరరావు, బండారు శేషు, వానపల్లి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంఇఒ

నేరాలు ఘోరాలు

గంజాయిని పరిశీలిస్తున్న పోలీసులు

260 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - నక్కపల్లి

అనకాపల్లి టోల్ ప్లాజా వద్ద మంగళవారం 260 అర్థ కేజీ గంజాయిని నక్కపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జగ్గంపేట నుంచి చెన్నైకు ఐసర్ వ్యాన్‌లో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు అందిన పక్కా సమాచారంతో టోల్ ప్లాజా తనిఖీలు నిర్వహించారు. నలుగురు వ్యక్తులతో పాటు వ్యాన్‌ను, ఎస్కార్ట్‌గా ఉపయోగించిన ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని సిఐ నక్కా శ్రీనివాస్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని చొల్లంగి జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక రైతు తీవ్ర గాయాల పాలయ్యారు. చొల్లంగి పప్పుల మిల్లు ప్రాంతానికి చెందిన నీలపాల వీరవెంకట సత్యనారాయణ పాల కోసం సైకిల్‌పై చొల్లంగి గోడౌన్ ప్రాంతంలోని మకాం వద్దకు వెళుతుండగా కాకినాడ వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రైతు తలకు బలమైన గాయమైంది. మాజీ ఎంపిపి మందాల గంగ సూర్య నారాయణ గాయాలతో ఉన్న రైతును కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారా బట్టీపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని జె.కొత్తూరు గ్రామ శివారులో నిర్వహిస్తున్న సారా బట్టిపై స్థానిక ఎస్ఐ టి.రఘునాధరావు ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 600 లీటర్ల బెల్లపు ఓటును ధ్వంసం చేశారు. సారా తయారీకి పాల్పడుతున్న కేసుబోయిన వీర్రాజును అరెస్టు చేసి, అతని నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందుతుడిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మురమళ్ళ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కొత్త మురమళ్ల వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇవి: మురమళ్ల నుంచి కేశనకుర్రుకు ద్విచక్రవాహనంపై వెళుతున్న గాదిరాజు రాజంరాజు(65)ను వెనుక నుంచి బొలెరో వ్యాన్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో రాజంరాజుకు తలకు గాయంకావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఈఘటనపై ఐ.పోలవరం ఎస్ఐ జె.భానుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి మత్తులో యువత

ప్రజాశక్తి - తుని రూరల్

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే గంజాయి రవాణా, అమ్మకాలపై ఉక్కు పాదం మోపుతామని సిఎం చంద్రబాబు, హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. అయితే అధికారులు మాత్రం మొద్దు నిద్రను వీడటం లేదు. పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ యువత కార్పొరేట్ సంస్కృతిని అలవర్చుకుని మాదకద్రవ్యాలకు బానిసలై పోతున్నారు. ఆటపాటలతో అల్లరి ముద్దుగా ఉండే పల్లెలు, పట్టణాలు నేడు గంజాయి వాసనలతో సహవాసం చేస్తున్నాయి. తుని పట్టణంలో ఇంజనీరింగ్, పారిశ్రామిక శిక్షణ సంస్థలు, విద్యాసంస్థలు అధికంగా ఉండటంతో గంజాయి చిల్లర అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. యువతే లక్ష్యంగా చేసుకుని గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అమ్మకాలు సాగిస్తున్నారు. 19 నుంచి 25సంవత్సరాల మధ్య గల యువత గంజాయి సేవించి మత్తు మత్తుకు బానిసలైపోతున్నారు. సోమవారం తుని ప్రధాన కూడలిలో గంజాయి మత్తులో ఉన్న యువకుడు బట్టలు విప్పి పెద్ద పెద్ద అరుపులు కేకలు వేస్తూ, రోడ్డుపై వెళుతున్న వారితో వాగ్వాదానికి దిగాడు. చంపేస్తానంటూ బెదిరిస్తూ అలజడి సృష్టించాడు. మత్తులో ఉన్న యువకుడిని పట్టుకుని స్థానికులు ఆసుపత్రికి చేర్చారు. రోడ్డు, రైలు మార్గాల గుండా గంజాయి తరలి పోతూనే ఉంది. హైదరాబాద్, చెన్నైతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు తుని హైవే మీదుగా గంజాయి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగి పోతుంది. ఏజెన్సీ ప్రాంతాలైన చింతపల్లి, సీలేరు, జికె గూడెం, నర్సీపట్నం మీదగా కోటనందూరు, తుని టౌన్, రూరల్ పరిసరాల్లో హైవేను ఆనుకుని గంజాయి అక్రమ రవాణా సాగుతుందనే విమర్శలు సర్వత్రా విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి, యువత భవిష్యత్‌ను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

గంజాయితో పట్టుబడిన యువకుడు(ఫైల్‌ఫోటో)

పట్టణంలో గంజాయి మత్తులో హల్‌చల్ చేస్తున్న యువకుడు

అల్లుకుపోయిన నిర్లక్ష్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ శివారు పాత పెద్దాపురం వెళ్లే రహదారి వీధిలో విద్యుత్ స్తంభాన్ని పిచ్చి పాదులు అల్లుకుపోయి ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారిలో నిత్యం పశువులు, ప్రజలు తిరుగుతుంటారని, పిల్లలు సైతం ఇదే ప్రాంతంలో వివిధ రకాల ఆటలు ఆడుకుంటారని విద్యుత్తు వైర్ల నుంచి తీగల ద్వారా నేలపై ఉన్న తుప్పలు, పిచ్చి మొక్కలకు విద్యుత్తు ప్రవహిస్తే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను అల్లుకుపోయిన తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభాన్ని అల్లుకుపోయిన లతలు

స్వచ్ఛమైన మంచినీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. మంగళవారం ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో రూ.40.70 కోట్లతో చేపట్టే ఇంటింటికి పైపులైన్, రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి వసతిని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇంటింటికీ పైపులైన్ ద్వారా తాగునీటి సరఫరా త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

వసతిగృహాన్ని తనిఖీ చేసిన అధికారులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆనూరు గ్రామంలోని జిఎంసి వసతి గృహాన్ని ఐసిడిఎస్ సిడిపిఒ జి.ఉష, జిల్లా బాలల ప్రొటెక్షన్ ఆఫీసర్ జె.విజయ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు హాస్టల్లో ఉన్న బాలుర ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి కల్పిస్తున్న సదుపాయాలు, అందిస్తున్న ఆహారం అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

జెసి చిన్నరాముడును సత్కరిస్తున్న గుబ్బల రాంబాబు

జెసిని కలిసిన స్వర్ణాంధ్ర రాంబాబు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన ఎస్.చిన్నరాముడుని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్లోని జెసి ఛాంబర్‌లో ఆయనను కలిసి శాలువాతో సత్కరించి, అభినందించారు. స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమం ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించారు. అలాగే స్వర్ణాంధ్ర ఆశ్రమాన్ని ఒకసారి సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. జెసిని కలిసిన వారిలో ప్రముఖ వ్యాపారవేత్త, బిసి నాయకులు కొండేటి. భీమారావు, మార్గాని చంటిబాబు, సర్వారాయుడు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక వెలుగు కార్యాలయం వద్ద మంగళవారం ప్రకృతి వ్యవసాయ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ జె.యెలియజర్ ఆధ్వర్యంలో ఎడిఎ, ఎఒలకు అవగాహన కార్యక్రమం జరిగింది. పచ్చదనం, జీవ వైవిధ్యం, పంట వైవిధ్యం వ్యవసాయంలో పశువుల అనుసంధానం, జీవ ఉత్ప్రేరకాల వాడకం, దేశ విత్తనాలు వాడకం వంటి అంశాలపై వివరించారు. ఘన, ద్రవ జీవామృతం, పంచగవ్య, పుల్లటి మజ్జిగ, కోడిగుడ్లు, నిమ్మరసం ద్రావణం గురించి వివరించారు. సాయిల్, వాటర్ మేనేజ్‌మెంట్ విధానంపైనా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ గంగాధర్, ఎఒ ఆర్.శ్రీరామ్, విఎఎలు, విహెచ్‌ఎలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఘనంగా దినేష్‌రాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు తనయుడు దినేష్ రాజు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేకు కట్ చేసిన అనంతరం మున్సిపల్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్, దర్గా సెంటర్‌లోని మన ఇల్లు ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజా సూరిబాబు రాజు, రంది సత్యనారాయణ, తూతిక రాజు, కందుల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

పద్దాలమ్మను దర్శించుకున్న చినరాజప్ప

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరు గ్రామంలో పశువుల ఆసుపత్రి సమీపంలో ఉన్న పద్దాలమ్మను ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, సామర్లకోట మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ గోలి దొరబాబు, అడబాల కుమారస్వామి, యార్లగడ్డ చిన్ని, కర్రి వెంకటరమణ, బడుగు శ్రీకాంత్, టిడిపి కట్టమూరు అధ్యక్షులు మేడిది శ్రీనివాస్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విధుల్లో అప్రమత్తత అవసరం

ఇసుక స్టాక్ పాయింటును పరిశీలిస్తున్న ఆర్‌డిఒ సీతారామారావు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇసుక స్టాక్ పాయింట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డిఎ జె.సీతారామారావు ఆదేశించారు. మంగళవారం ఆయన ఎడిబి రోడ్డు సమీపంలోని ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్ పాయింట్ ఇసుక నిలవల వద్ద డ్యూటీలో ఉన్న రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బందిని ఇసుక నిలవలు, పంపిణీ ,ప్రస్తుత పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ టి.కాంతారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

'మీకు తెలుసా' అనే వినాదంతో ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సును ద్రాక్షారామం ఎస్‌వి.డిగ్రీ కళాశాల్లో మంగళవారం నిర్వహించారు. ఎపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ఆదేశాల మేరకు ఏరియా ఆసుపత్రి రామచంద్రపురం ఐసిటిసి, జన కళ్యాణి వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. హెచ్ఐవి ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ గీతాంజలి మాట్లాడుతూ హెచ్ఐవి ఎన్ని విధాలుగా వస్తుంది దాని నివారణ చర్యలు గురించి తెలియజేశారు. లైంగిక వ్యాధులకు సంబంధించిన కౌన్సిలర్ నాగు మాట్లాడుతూ లైంగిక వ్యాధుల లక్షణాలు చికిత్స విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కరెస్పాండెంట్ సోమేశ్వరరావు, దొరబాబు, లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందించే ఆయిల్‌పావ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. అంకంపాలెం గ్రామంలో మంగళవారం ఎపి ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. కపిలేశ్వర పురానికి చెందిన సర్వే సాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ జిఎమ్ పి.వీరభద్రరావు, అధికార ప్రతినిధులు, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు ఆయిల్ పామ్ సాగు ఉపయోగాలు మార్కెటింగ్ తదితర అవకాశాలు గురించి వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల వరి, అరటి తదితర పంటలు తరచూ పంట నష్టానికి లోనై రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఇటువంటి సందర్భంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి సందర్భంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు మంచి అవకాశంగా కనిపిస్తుందన్నారు. కార్యక్రమం లో ముదునూరి వెంకటరాజు, ముత్తాబత్తుల రాజు, కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, కరుటూరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

స్థానిక ఎంజిఆర్ జూనియర్ కళాశాల్లో తెలుగు భాషా దినోత్సవం కళా సాహితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పిటిఎమ్ అధ్యక్షులు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తెలుగు భాషాభివృద్ధి కోసం గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి గురించి ఆహ్వానితులు ప్రసంగించారు. వివిధ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు రవీంద్ర విద్యా సంస్థల అధినేత పొత్తూరి లక్ష్మి శ్రీనివాసన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళా సాహితి ప్రధాన కార్యదర్శి పివిఎన్.వర్మ, గౌరవ అధ్యక్షులు విత్తనాల వరప్రసాదరావు, ఎన్.అబ్బులు, పి. విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కోటిపల్లి' రైల్వే లైన్‌పై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం కలెక్టరేట్లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మీద జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా గౌతమి వైనతేయ వశిష్ట నదులపై వంతెన నిర్మాణాలపై ముందుకెళ్లాలని రైల్వే అధికారులకు సూచించారు. కోటిపల్లి - మాగం వరకు రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న భూమిని డిసెంబర్ చివరి నాటికి రైల్వే అధికారులకు అప్పగిస్తామని, రైల్వే అధికారులు టెండర్ పనులు మొదలు పెట్టాలన్నారు. అమలాపురం నుంచి రాజోలు వరకు ప్రస్తుత రైల్వే లైన్ అలైన్మెంట్ ఉన్న గ్రామాలలో పంచాయతీ సెక్రటరీ, విఆర్ఒ, గ్రామ సర్వేయర్, వ్యవసాయ సహాయకులు, ఇతర సంబంధిత శాఖల క్షేత్రస్థాయి సిబ్బందితో గ్రామానికో బందాన్ని నియమించి ఆయా గ్రామాలలో రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి 14 రోజుల్లో నివేదిక సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు కూడా తమ శాఖల వారీగా ఉన్న ఇబ్బందులను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. అందరి ఆమోదయోగ్యంతో సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే లైన్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడతారన్నారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు గౌతమి నదిపై నిర్మిస్తున్న వంతెన అయినవిల్లి మండలంలో ల్యాండింగ్ పాయింట్ వద్ద భూమి విషయంలో ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దష్టికి తీసుకు రాగా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా జెసి టి.నిషాంతి, సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ సిఇఒ పివివి.సత్యనారాయణ, అమలాపురం, కొత్తపేట ఆర్‌డిఒలు జి.కేశవ వర్ధన్ రెడ్డి, జివివి.సత్యనారాయణ, ఒఎన్‌జిసి, గెయిల్, మోర్త్ ప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రికి అందిన అర్జీల నాణ్యతతో పరిష్కరించే దిశగా అధికారుల చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్లో వానపల్లి గ్రామ సభలో ముఖ్యమంత్రికి అందిన ఫిర్యాదుల ను పరిష్కరించే అంశంపై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి మాట్లాడుతూ.. వానపల్లి గ్రామసభలో వివిధ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కి సుమారు 391 ఫిర్యాదులు అందాయన్నారు. వీటన్నిటిని నాణ్యతతో ఎస్ఎల్ఎ పీరియడ్ లోపు పరిష్కరించాలన్నారు. ఒక ఫిర్యాదును పరిష్కరించేటప్పుడు ఆ ఫిర్యాదును పరిష్కరించగలిగితే ఎలా పరిష్కరించగలం ఎన్ని రోజుల్లో పరిష్కరించగలం అని , ఆ ఫిర్యాదును పరిష్కరించలేని పక్షంలో అందుకు గల ఖచ్చితమైన కారణాలను వివరిస్తూ సంబంధిత అధికారులు స్పీకింగ్ ఆర్డర్ ను హెచ్ సీ ఎం ప్రజావేదిక గ్రీవెన్స్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులో ఆర్థికపరమైన అంశాలు ఉన్న యెడల సంబంధిత శాఖల కార్యదర్శులకు సమస్యను వివరిస్తూ డెమి అఫీషియల లెటర్స్ ను జిల్లా కలెక్టర్ ద్వారా పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 391 ఫిర్యాదుల్లో ఇప్పటివరకు 49 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో కొత్తపేట ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ, పీడీ డిఆర్‌డిఎ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, పీడీ డ్వామా మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మదన్మోహన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తానని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ అన్నారు. మండలంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరిందని నూతన భవనం నిర్మించాలని కోరుతూ ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ ఛైర్మన్ గుణ్ణం వీర్రాజు, జాయింట్ సెక్రెటరీ గారపాటి త్రిమూర్తులు అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపీ హరీష్ మాధుర్ ను ఆయన కార్యాలయంలోకలుసుకొని వారు వినతి పత్రం అందజేశారు. వివరాలన్నీ పరిశీలించి ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ హరీష్ హామీ ఇచ్చినట్లు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం తెలిపారు. ఇప్పటికే కళాశాల నూతన భవన నిర్మాణం, అభివృద్ధి నిమిత్తం స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఉన్నతాధికారులను కలిసి కృషి చేస్తున్నారని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గుర్తు చేశారు.

విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

ముగిసిన జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వన్నెచింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుబ్బల నాగ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మంగళవారం జాతీయ అంతరిక్ష దినోత్సవ ముగింపు వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా పాల్గొన్న డిఇఒ ఎం.కమల కుమారి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ ఎ.మధుసూదన్ రావులు మాట్లాడుతూ సైన్స్ తోనే నాగరికత మరింత అభివృద్ధి సాధించిందని,అన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త యాళ్ళ శివప్రసాద్ మాట్లాడుతూ అంతరిక్ష ప్రయోగాలలో భారతదేశం ప్రపంచ దేశాల సరసన నిలిచిందన్నారు. జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు, ఎపిఒ డాక్టర్ ఎంఎకె. భీమారావు తదితరులు మాట్లాడారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అలాగే జిల్లా స్థాయిలో వారధి పోటీ పరీక్షల్లో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించి విజేతలను ప్రకటించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అడబాల నరసింహారావు, వరద శ్రీనివాస్, సుబ్బరాయ శర్మ తదితరులు వ్యవహరించారు. ఉపాధ్యాయులు ఎస్.రాజేశ్వరి, పి.శ్రీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.173/2023

Between:

దౌర్ల జయ మరియు వగైరాలు ...వాదులు

మరియు

దౌర్ల రోస్‌మేరి మరియు వగైరాలు ...ప్రతివాదులు

To ప్రతివాదులు:

D2: Dowrla Magdaleni @ Snehitha, D/o. లేటు నెల్సన్, వయస్సు 56 సం॥లు, డో.నెం. 3-25-66/ఎ, వార్డు నెం.6, వినాయక గుడి వద్ద, రేచర్లపేట, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా.

D3: Dammu Sathibabu, S/o. Not known, వయస్సు 54 సం॥లు, డో.నెం.3-8-35, గుర్రాలవారి వీధి, వార్డు నెం.7, రేచర్లపేట, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 2వ మరియు3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.30-08-2024 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకో వలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K. జాన్ జోసఫ్

అడ్వకేట్, వెంకటరత్నాపురం, కాకినాడ

సెల్: 7702946663

WEST GODAVARI INSTITUTE OF SCIENCE AND ENGINEERING

An AUTONOMOUS Institution

(Approved by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada)

An ISO 9001 : 2015 Certified College, Accredited by NAAC

Avapadu, Prakasaraopalem, Nallajerla Mandal, E.G.Dist., A.P. - 534 112.

E-mail : principal.wise@gmail.com, Website : www.wise.a.cin

SPOT ADMISSIONS:

B.Tech Lateral Entry (CSE, AI & DS, ECE & Mech)

Candidates who have qualified in AP-ECET-2024 or passed Diploma/ B.Sc. Examination with 45% and above (OC), 40% and above (BC/ SC/ ST) are to be considered. The eligible students may report with all original certificates on or before 29-08-2024 @ 10 A.M. as per the guidelines given by Chairman, APSCHE.

Cont: 9951277789, 9603277789

Sd/- Principal

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా. నాక్లయింట్ శ్రీ " వింటి శ్రీరామకృష్ణ " తండ్రి వింటి దుర్గారావు గార్కి కోరుమిల్లి గ్రామంలో గల డాక్యుమెంటు నెం.8635 / 2024 శెటిల్‌మెంట్ దస్తావేజు పొందియున్నారు. సదరు ఆస్తిని వెరిటాస్ ఫైనాన్స్ ప్రవేటు లిమిటెడ్ రామచంద్రాపురం బ్రాంచ్ నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబందించి లింక్ డాక్యుమెంటు ఒరిజినల్ రిజిష్టర్ దస్తావేజు నెం.1653 / 2017 (05/07/2024) ఈ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం కోరుమిల్లి ఇంటి దగ్గరి నుండి రామచంద్రాపురం వచ్చే దారిలో పడిపోవడం జరిగింది. వెరిటాస్ ఫైనాన్స్ ప్రవేటు లిమిటెడ్ రామచంద్రాపురం బ్రాంచ్ నుండి నాక్లయింట్ ఋణాన్ని వినియోగించుకుంటున్నారు. ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయంగా శెటిల్‌మెంట్ దస్తావేజు 8635 / 2024 ఒరిజినల్ డాక్యుమెంట్స్ సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్సుతో పాటు డిపాజిట్ చేస్తున్నారు. కావునా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్స్ డాక్యుమెంట్స్ కానుకొన్న లేదా పైన తెలిపిన నా క్లయింట్ చిరునామాకు వాపస్ చేయగలరు. ఇంకనూ తెలియచేయునది ఏమనా ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు ఎవరైనా వాటిని వినియోగించిన ఎడల చట్ట విరుద్ధముగ మరియు వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును. కావునా ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఎస్. తాతారెడ్డి

అడ్వకేట్/నోటరీ

రాజమచంద్రాపురం రామచంద్రాపురం

27-08-2024 9866960337

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

సి.ఎమ్.ఎ.2 / 2023

బిట్వీన్:

పీతల లక్ష్మీ వగైరాలు ...అప్పిలెంట్స్/వాదులు

మరియు

నేతల జనార్ధనరావు వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాద్లు

2వ రెస్పాండెంట్: నేతల రవితేజ s/o జనార్ధనరావు/c/వరసాల శేషారావు, వయస్సు 32 సం॥లు, బ్యాంక్ ఉద్యోగి, డో.నెం.1-2-84, ఎస్.సి.పేట, అగ్రహారం, పిఠాపురం, పిఠాపురం జె.సి.జె.సిలిమిట్స్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

5వ రెస్పాండెంట్: గంటా కమలావతి వై/o (లేటు) అప్పారావు, వయస్సు 68సం॥లు, డో.నెం.4-129/1, కృపానిలయం, శ్రీనివాసనగర్, వాకలపూడి, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటీషన్ సిఎమ్ఎ 2/2023 నందు శ్రీ కోర్టువారు 2వ రెస్పాండెంట్ & 5వ రెస్పాండెంట్స్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండి త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టు వారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది మరియు 5వ రెస్పాండెంటు/5వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.02-09-2024 సం॥రం తేదీన వాయిదా ఉన్నది. ది 02-09-2024 తేదీ ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని న్యాయవాది కృతంగా గాని హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో//

రెడ్డిపల్లి సీతన్న,

కె.నారాయణరెడ్డి

అడ్వకేట్స్, పిఠాపురం.

9848562162

In the Court of the Ist Additional Senior Civil Judge at Kakinada

H.M.O.P. No.412/2023

Between:

Singineedi Jyothi ...Petitioner

AND

Singineedi Subrahmanyam ...Respondent

To:

Singineedi Subrahmanyam, S/o. Adinarayana, aged 35 years, Mason, D.No. 2-17/1, Near Union Bank of India, A.P., Trayam - 533006, Peddapudi Mandalam, Kakinada District.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు విడాకులు కొరకు రెస్పాండెంటు అయిన మీపై పిటిషన్ దాఖలు చేసినారు. రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 11-9-2024 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.సుబ్రహ్మణ్యం

వి.వి.ఎస్.ఎల్.కిరణ్

ఎం.ధనుంజయరావు

అడ్వకేట్స్, సుభద్రా ఆర్కేడ్

కాకినాడ, సెల్: 98497 15132

In the Court of the Principal Junior Civil Judge at Kakinada

O.S. No. 123/2020

Between:

Gandi Anjaneyamma @ Anjamma ...Plaintiff

AND

Yerneedi Simhadri and others ...Defendants

To:

D-4: Gandi Appayyamma, W/o. Satyam, aged 40 years, Hindu, House wife, R/o. D.No. 20-3, Ramalayam peta, G.Vemavaram Village, Tallarevu Mandal.

D-8: Yerneedi Lakshmi, D/o. Chinna Appa Rao, aged 56 years, House wife, R/o. D.No. 20-2, G.Vemavaram Village, Tallarevu Mandal.

పై నెంబరు దావాలో 4వ మరియు 8వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 30-8-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 30-8-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

AYALURI VENKATA RAMA RAO

Advocate, D.No. 3-61/1, Driver's Colony, Indrapalem

Kakinada, Cell: 98480 93083

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

I.P.No.77 / 2018

I.A.No. 607 / 2023

I.A.No. 609 / 2023

I.A.No. 610 / 2023

Between:

1. Sitti Venkata Reddy (died)
2. Dwarampudi Venkata Reddy and 5 others ...Petitioners

AND

1. Chinnam Veera reddy
2. Kovvuri Satti Reddy (died)
3. Kovvuri Adilakshmi, W/o Late Stti Reddy,Hindu, aged 50years, Housewife, C/o Padala saiamma, R/o Seshgiriraopeta, Anaparthi
4. Kovvuri Venkata Sai Annapurna, D.o late Satti Reddy, Hindu, aged 25 years,do,do
5. Kovvuri Padma Vishali, D/o late Satti Reddy, Hindu, aged 22 years,. do,do
6. Kovvuri Seethayamma, W/o late Veeraddy, Hindu, aged 70 years, do,do

3,4,5,6, ...Respondents

పై నెంబరు పిటీషన్‌లో 3,4,5,6,రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 06-09-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.విక్టర్‌బాబు,వి.రాజేశ్వరి

రాజమండ్రి అడ్వకేట్స్

26-08-2024 రాజమండ్రి